ప్రజాశక్తి

ఆదివారం 7 ఏప్రిల్ 2024

5

తూర్పుగోదావరి



జిల్లాలో తెలంగాణ సిఎస్ పర్యటన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్, ఉండ్రాజవరం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి జిల్లాలో శనివారం పర్యటించారు. రాజమహేంద్రవరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆమెకు కలెక్టర్ మాధవీలత, ఆర్‌డిఒ చైత్ర వర్షిణి, తదితరులు స్వాగతం పలికారు. ఉండ్రాజవరం మండలంలోని చివటంలో అవధూత అమ్మగా పిలచుకునే సాధు అమ్మ సమాధిని శాంతి కుమారి దర్శించుకున్నారు.



తెలంగా సిఎస్‌ను అభినందిస్తున్న కలెక్టర్

నల్లమిల్లికి ఊరట లభించేనా..?

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, బిక్కవోలు

న్యాయం కోసం నల్లమిల్లి పేరుతో అనపర్తి మాజీ ఎంఎల్ఎ రామకృష్ణారెడ్డి చేపట్టిన కార్యక్రమం నేటితో తొమ్మిదో రోజుకు చేరుకుంది. ఉమ్మడి జిల్లాల్లో తేదేపాలో కీలక నేతల్లో ఒకరైన నల్లమిల్లికి అధినేత చంద్రబాబు నుంచి ఆశించిన స్థాయిలో మద్దతు లభించలేదు. అధికార పార్టీతో అనేక సార్లు తలపడిన నల్లమిల్లికి ఆశించిన అనపర్తి నియోజకవర్గాన్ని బిజెపికి కేటాయించడంతో తెలుగు తమ్ముళ్ల భగ్గుమన్న విషయం విదితమే. జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో అధినేత చంద్రబాబు అనపర్తి నియోజకవర్గంపై ఆలోచిస్తామంటూ హామీ ఇవ్వటంతో కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ హామీ ఇచ్చి నాలుగు రోజులు గడిచినా నేటికీ సానుకూల ప్రకటన రాకపోవడంతో మరో వైపు ఆందోళన వ్యక్తమవుతోంది. నామినేషన్ల గడువు సమీపిస్తున్నప్పటికే ఎటూ తేల్చకపోవటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. అనపర్తి నియోజకవర్గం నుంచి టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా శివకృష్ణంరాజును బిజెపి ప్రకటించిన విషయం విదితమే. గతంలో జెడ్‌పిటిసిగా పోటీ చేసిన శివకృష్ణంరాజును అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించారంటూ టిడిపి నేతలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీకి నియోజకవర్గంలో కనీస డిపాజిట్లు రావని వారు అంటున్నారు. ఈ పరిస్థితుల్లో టిడిపి నుంచి సహకారం [illegible] చందమేనని స్పష్టమవుతోంది. పొత్తులో భాగంగా టిడిపి పలు [illegible] నియోజకవర్గాలను చేజా ర్చుకుంది వాటిలో పిఠాపురం, రాజానగరం, నిడదవోలు తదితర నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో తొలుత ఆశావహులు ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ అధినేత జోక్యంతో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారంలో సైతం పాల్గొంటున్నారు. తొలుత రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాన్ని సైతం జనసేనకు కేటాయిస్తారనే ప్రచారం జరిగింది. ఆ ప్రచారాన్ని ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పట్టుబట్టి తెరదించారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేపట్టిన 'న్యాయం కోసం నల్లమిల్లి'కి నల్లమిల్లి అనుచరులు ఆశించిన స్థాయిలో మద్దతు లభిస్తోంది. గత 8 రోజులుగా అనపర్తి, మహేంద్రవాడ, పాలమూరులో పర్యటించారు. బిక్కవోలు మండలంలో పందలపాక, పెదపూడి మండలం సహపురం, రంగంపేట మండలంలోని వడిశలేరు గ్రామాల్లో పర్యటించారు. అనపర్తి నియోజకవర్గం తిరిగి టిడిపికి కేటాయించి రాజమహేంద్రవరం రూరల్ సరసన నిలబెడతారా..? లేక పిఠాపురం, నిడదవోలు, రాజానగరం వంటి నియోజక వర్గాల విధంగా మార్పు తప్పదా అనే సందేహం టిడిపి కార్యకర్తను వెంటాడుతోంది.



కుటుంబ సభ్యులతో కలిసి యాత్ర చేపట్టిన నల్లమిల్లి



కడియంలో రాజీనామా చేసిన వాలంటీర్లు

పలువురు వాలంటీర్ల రాజీనామా

పలు మండలాల్లో వాలంటీర్లు రాజీనామాల చేశారు.

ప్రజాశక్తి-తాళ్లపూడి, చాగల్లు, కడియం

తాళ్లపూడి మండలం గజ్జరం, పోచవరం గ్రామాలకు చెందిన వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ రమణకు అందజేశారు. ప్రతిపక్ష పార్టీల కూటమి వల్ల తమ విధులకు ఆటంకం కలిగి వృద్ధులకు సేవ చేయలేకపోతున్నామని అందుకే రాజీనామా చేస్తున్నామని తెలిపారు. చాగల్లు మండలం చిక్కాల గ్రామ సచివాలయం -1 పరిధిలో 14 మంది వాలంటీర్లు రాజీనామా లేఖలు ఇచ్చినట్టు ఎంపిడిఒ నాతి బుజ్జి తెలిపారు. కడియం మండలం కడియపుసావరం గ్రామానికి చెందిన 25 మంది వాలంటీర్లు రాజీనామా చేసారు. ఎంపిడిఒ జి.రాజ్ మనోజ్‌కు వారు రాజీనామా పత్రాలను అందజేశారు. మండలంలో మొత్తం 502 మంది వాలంటీర్లు ఉండగా, ఇప్పటి వరకూ 106 మంది వాలంటీర్లు విధుల నుంచి తప్పుకున్నారని ఆయన తెలిపారు.

జీతాలందని హౌసింగ్ ఔట్‌సోర్సింగ్ ఆపరేటర్లు

ప్రజాశక్తి-పెరవలి

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఎపి స్టేట్ హౌసింగ్ ఔట్‌సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రెండు నెలలుగా వేతనాలందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉగాది పండుగ సమయం దగ్గర పడుతున్నా నేటికీ జీతాలందక పండుగకు నిత్యావసర సరుకులు కొనడానికి ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో 25 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లా డేటా ఎంట్రీ ఉద్యోగులకు ఒక నెల జీతం వారి ఖాతాలకు జమ చేశారు. కానీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఉద్యోగులకు నేటికీ రెండు నెలల జీతం ఖాతాలకు జమ చేయకపోవడంతో పండుగ సమయంలో ఇబ్బంది పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు జీతాలు వెంటనే విడుదల చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల సిబ్బంది ర్యాండమనైజేషన్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల సిబ్బంది ర్యాండమనైజేషన్ ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు ఇతర అనుబంధ సిబ్బందికి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఉపయోగించే బ్యాలెట్ యూనిట్స్‌ను ర్యాండమనైజేషన్ విధానంలో ఆయా నియోజకవర్గాలకు కేటాయింపులు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికా సిద్ధం చేసినట్టు తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఇందు కోసం 11 మంది సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఏప్రిల్ 12 , 13 తేదీల్లో ఉదయం 7 గంటలకి ఇవిఎంలు భద్రపరచిన ఎఫ్‌సిఐ గొడౌన్‌కు చేరుకోవాలని మాధవీలత తెలిపారు. ర్యాండమనైజేషన్‌కు సంబంధించిన ప్రక్రియ, సీటింగ్ అరేంజ్‌మెంట్ సిబ్బంది విధులు, బాధ్యతలు, డేటా నమోదు, ఇఎంఎస్ యాప్‌లో వివరాలు అప్లోడ్‌పై అవగాహన కల్పించారు. ఇందుకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్‌డిఒ ఎ.చైత్ర వర్షిణి 12 , 13 తేదీల్లో చేపట్టనున్న పనులపై అవగాహన కల్పించారు.



శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

పూర్తి పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమనైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తామని కలెక్టర్, డిఇఒ కె.మాధవీలత తెలిపారు. ఇవిఎం గొడౌన్‌లో ఏప్రిల్ 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు ర్యాండమనైజేషన్ చేపటడతామని చెప్పారు. ఆ మేరకు మొదటి విడత ర్యాండమనైజేషన్ చేసిన అనంతరం ఆయా నియోజక వర్గాలకు బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్ కేటాయిస్తామన్నారు. ప్రామాణిక ఆపరేషన్ విధానం మేరకు ర్యాండమనైజేషన్ చేపట్టాని ఆదేశించారు. ఈ శిక్షణలో జెసి ఎన్. తేజ్ భరత్, పలు నియోజకవర్గాల ఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై ఎపి సిఇసి సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్‌పిలతో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై వెలగపూడి నుంచీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మీనా మాట్లాడుతూ అభ్యర్థుల, రాజకీయ పార్టీల డోర్ టు డోర్ కాన్వాసింగ్ కోసం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఆ మేరకు సంబంధిత వివరాలు ముందస్తుగా సంభందిత ఏరియా పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, ఎస్‌పి పూర్తి జవాబుదారీతనంతో శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి సందేహాల నివృత్తి కోసం వచ్చిన వారికి తక్షణ ప్రతిస్పందన ఉండాలన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్, ఆర్‌ఒలు పాల్గొన్నారు.



డ్రీమ్స్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం డ్రీమ్స్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం సిఐ జివి.వినయ్ మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రి ప్రైమరీ పూర్తి చేసిన విద్యార్థులకు కిండర్ గార్టెన్ పట్టాలను అందజేశారు. గ్రాడ్యుయేషన్ డే వేడుకలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పట్టాలు అందుకున్నారు. సిఐ జివి వినయ్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించే విధంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించిన డ్రీమ్స్ యాజమాన్యాన్ని అభినందించారు. గ్రామీణ వాతావరణంలో కార్పొరేట్‌కు దీటుగా సాధారణ ఫీజులకే విద్యను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఎ.రమేష్, ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ జి.విమలారోజి, వేమగిరి ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ కె.లలితా దేవి, ప్రిన్సిపల్స్ వి.సంధ్యా కుమారి, ఎన్.దీపిక అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-గోపాలపురం

జీవితంలో రాణించేందుకు విద్య ఎంతో విలువైనదని దేశాభివృద్ధి విద్యతోనే సాధ్యమని శార్వాణి ప్రిన్సిపల్ రాపాక ఫణి కిషోర్ అన్నారు. శనివారం పెద్దగూడెంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు. సుమారు 100 మంది వృద్ధులకు చీరలు అందజేశారు. 10వ తరగతి ఫలితాల్లో పెద్దగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి మెరిపో ధీరజ్ 589 మార్కులతో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన వర్ధన్‌ను శార్వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ రాపాక ఫణి కిషోర్ తన తల్లి జ్ఞాపకార్థం రాపాక శాంతకుమారి మెమోరియల్ అవార్డును ఆ విద్యార్థికి బహూకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధికి విద్య ఎంతో అవసరమన్నారు. ఎక్కడైతే విద్యా శాతం అధికంగా ఉంటుందో ఆ దేశం అభివృద్ధి పథంలో ముందు ఉంటుందన్నారు. అత్యాధునిక టెక్నాలజీ, అన్ని రంగాల్లో అభివృద్ధి విద్యతోనే సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరు చదివి విజ్ఞాన పంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తానేటి వీరరాఘవులు, తానేటి స్టీవెన్, కొడవటి చిన వెంకటేశ్వరరావు కొడమంచిలి శ్యామ్ పాల్గొన్నారు.



విద్యార్థినికి అవార్డు అందజేస్తున్న ప్రతినిధులు



శిక్షణ తరగతిలో మాట్లాడుతున ప్రొఫెసర్

అధ్యాపకుల శిక్షణ తరగతుల ముగింపు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక ప్రభుత్వం అటానమస్ కళాశాలలో ఈ నెల వ తేదీ నుంచి నిర్వహిస్తున్న చరిత్ర, రాజనీతి శాస్త్ర అధ్యాపకుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.రామచంద్ర ఆర్‌కె తెలిపారు. కళాశాల విద్య కమిషనరేట్ ఆధ్వర్యాన ఈ నెల 1వ తేదీ నుంచి 6 తేదీ వరకూ రాజనీతి శాస్త్రం, చరిత్ర అధ్యాపకులకు నూతన విద్యా విధానాన్ని అనుసరించి సరికొత్త బోధన పద్ధతుల మీద శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం, కాకినాడ, తణుకు, తాడేపల్లిగూడెం, విజయవాడ, గుంటూరు నోడల్ రిసోర్స్ కేంద్ర పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల రాజనీతి శాస్త్రం, చరిత్ర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ శిక్షణ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా నన్నయ వర్శిటీ డీన్ ప్రొఫెసర్ పి.సురేష్ వర్మ ప్రసంగించారు. ఆధునిక సమాజంలో చరిత్ర, రాజనీతి శాస్త్ర ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులను ఈ వైపుగా దిశా నిర్దేశం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ సీతామహాలక్ష్మి, పి.బాబ్జి అసిస్టెంట్ ప్రిన్సిపల్ జి.చంద్రశేఖర్, నోడల్ రిసోర్స్ కేంద్రం సమన్వయకర్త సిహెచ్. సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

నిఘా బృందాల విధులు అత్యంత కీలకం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల నిఘా బృందాల అధికారులకు విధులు, బాధ్యతలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ శనివారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు వేసేందుకు క్షేత్ర స్థాయిలో విధులను నిర్వర్తించే ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వైవల్, వీడియో సర్వైవల్ బందాలు తనిఖీలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ (ఎ) అన్ని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలకు సంబంధిత ఫిర్యాదులకు హాజరవ్వాలి. అందులో భాగంగా బెదిరింపులు, సంఘ విద్రోహుల తరలింపు, మద్యం, ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఓటర్లకు లంచం ఇవ్వడానికి పెద్ద మొత్తంలో నగదు వంటి సంబంధించిన అన్ని ఫిర్యాదులకు హాజర్వ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. స్టాస్టికల్ సర్వైవల్ బందాలు ప్రాంతాల సున్నితత్వాన్ని బట్టి కేంద్ర భద్రతా సిబ్బందిని కలిగి ఉంటాయనీ తేజ్ భరత్ తెలిపారు. అక్రమ మద్యం, లంచంగా వస్తువులు పంపిణీ లేదా పెద్ద మొత్తంలో నగదు, ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఆయా సందర్భాల్లో, ఆయా ప్రాంతంలో ఉండే సంఘ విద్రోహుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వీడియో సర్వైవల్ బృందాలు నియోజకవర్గంలో జరిగే సున్నిత సంఘటనలు, పెద్ద బహిరంగ సభల వీడియోగ్రఫీని సహాయ రిటర్నింగ్ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో స్వయంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేసేందుకు భరోసా ఇచ్చే క్రమంలో వీడియో రికార్డింగ్ అత్యంత కీలకం కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఐ.సాయిబాబు, కొండయ్య, సహాయ రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్లు వైకెవి.అప్పారావు, బి.రమాదేవి, ఎంపిడిఒలు పాల్గొన్నారు.



అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న జెసి

మంత్రి వనిత సమక్షంలో పలువురు పార్టీలో చేరిక

ప్రజాశక్తి -దేవరపల్లి

దుద్దుకూరులో హోమ్ మంత్రి, వైసిపి గోపాలపురం అభ్యర్థి తానేటి వనిత సమక్షంలో వివిధ పార్టీల నుంచి పలువురు వైసిపిలో చేరారు. మంత్రి వనిత వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి కష్టనష్టాల్లో అండదండలుగా ఉంటున్నారని నియోజకవర్గంలో ప్రతి గ్రామాల్లో పలువురు పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ప్రజలు వైసిపి పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపి గ్రామ అధ్యక్షుడు కాండ్రు రామకష్ణ దంపతులు మంత్రి వనితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కూచిపూడి సతీష్, కొడవటి బుజ్జిబాబు, బాబు గౌడ్, బుల్లెట్ పోసి, పంది పేరయ్య, మల్లిపూడి రాంబాబు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వనిత

శ్రీమహతి విద్యార్థులకు అవార్డులు

ప్రజాశక్తి - సీతానగరం

ఒలింపియాడ్ పరీక్షా ఫలితాల్లో శ్రీమహతి విద్యార్థులు సర్ సివి.రామన్ యంగ్ జీనియస్ అవార్డులు గెలుపొందారు. పెండ్యాల సాహితి స్టేట్ నాలుగో ర్యాంకు, డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంకు, ప్రత్తిపాటి హాస్వి స్టేట్ నాలుగో ర్యాంకు, డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంకు సాధించారు. ఇద్దరూ హైదరాబాద్‌లో ఈ నెల 4వ తేదీన శ్రీసత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో ప్రముఖ పాటల రచయిత, పి.చంద్రబోస్, ఇస్రో సైంటిస్ట్ ద్వారా అవార్డులు అందుకున్నారు. విద్యార్థులను ఘనంగా సత్కరించారని కరస్పాండెంట్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. వరుసగా 7వసారి తమ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు, సత్కారం పొందారని, ఒలింపియాడ్ విద్యలో ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఈ విజయాలు సాధించామని ఐఐటి అకడమిక్ డైరెక్టర్ ఎఎస్.రామ్‌ప్రసాద్ తెలిపారు. డాక్టర్ వై.కిరోన్ పాల్గొన్నారు.




అవార్డులు సాధించిన విద్యార్థులు

సమీర్ కుమార్‌కు ఘన నివాళి

పెరవలి : తీపర్రు గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న డిజిటల్ అసిస్టెంట్ పెచ్చెట్టి సమీర్ కుమార్ శుక్రవారం రావులపాడు-వెదిరేశ్వరం కాలువలో స్నానానికి దిగి మృత్యువాత పడడంతో ఆయనకు సచివాలయ సిబ్బంది ఘనంగా నివాళు లర్పించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంకు చెందిన సమీర్‌కుమార్ బదిలీపై తీపర్రు వచ్చాడు. విధి నిర్వహణలో సమీర్‌కుమార్ మంచి పేరు తెచ్చుకున్నట్టు సిబ్బంది తెలిపారు. కుందుల భూపతిరావు, తహశీల్దారు డి.సుధ, విఆర్‌ఒల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొంగరాజు, పంచాయతీ కార్యదర్శి కొవ్వల శ్రీనివాస్, మండల విఆర్‌ఒల అసోసియేషన్ సూరిబాబు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



విస్తృతంగా పార్టీల ఎన్నికల ప్రచారం

పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు శనివారం ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

గోకవరం మండలంలోని గుమ్మళ్లదొడ్డిలో టిడిపి నాయకులతో కలిసి జగ్గంపేట అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కోడలు జ్యోతుల లక్ష్మీదేవి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరించారు. కృష్ణునిపాలెం పంచాయతీ పరిధిలోని రాజుపాలెం, వెంకటాపురం, రామన్నపాలెం, చిన్నూరు గ్రామాల్లో వైసిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి, మాజీమంత్రి తోట నరసింహం సతీమణి తోట వాణి, కోడలు తోట శ్రీనిధి గడప గడపకూ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **తాళ్లపూడి** వైసిపి కొవ్వూరు నియోజకవర్గ అభ్యర్థి తలారి వెంకట్రావు మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో శనివారం రెండో రోజు ప్రజా ఆశీర్వాద యాత్రలో ప్రతి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిశారు. సంక్షేమ పథకాలు అందుకున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఆశీర్వాద యాత్రలో వైసిపి మండల శాఖ అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, ప్రక్కిలంక గ్రామ సర్పంచ్ యాళ్ల స్వప్న, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, యాళ్ల బాబూరావు తదితరులు పాల్గొన్నారు. టిడిపి కొవ్వూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు వేగేశ్వరపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తాళ్లపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ వెంకట్రావు

ఎన్నికల్లో న్యాయవాదుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యం పరిరక్షణలో న్యాయవాదులు క్రియాశీలకంగా వ్యవహరించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ లీగల్ సెల్ ఇంచార్జ్ గన్ని కృష్ణ ఆధ్వర్యంలో మోరంపూడి సెంటర్లోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో జోన్- 2 పరిధిలోని 5 పార్లమెంటు, 35 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని లీగల్ సెల్ సభ్యులకు, పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ నిబంధనలు, ఎన్నికల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, లీగల్ సెల్ ముఖ్య ప్రతినిధి పి.కృష్ణమోహన్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు, రూరల్ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు, కొవ్వూరు నియోజకవర్గం కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాల్ రాయుడు, రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు తదితరులు హాజరయ్యారు. అనంతరం గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎన్నికలలో అభ్యర్థులు, పార్టీ నాయకులు, లీగల్ సెల్ ప్రతినిధులుకు వ్యవహరించాల్సిన తీరుపై జోన్-2 పరిధిలో ఈ వర్క్ షాప్ ఏర్పాటు చేశామన్నారు. అధికార పార్టీ కుతంత్రాలను, కుట్రలను తిప్పికొట్టేందుకు ఈ వర్క్ షాప్ ఉపయుక్తం అవుతుందన్నారు. వక్తలు చెప్పే సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలపై చాలామందికి అవగాహన లేక ఉల్లంఘన అవుతుందన్నారు. దానికోసం వక్తలు చెప్పే విషయాలు విని నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ అవగాహన కలిగి లేకపోతే ప్రజాస్వామ్య పునాదులు దెబ్బతింటాయన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనను ఉల్లంఘిస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొదులూరు వెంకటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాదులు చంద్రారెడ్డి, గూడపాటి లక్ష్మీనారాయణ, హరిబాబు, అడబాల రామారావు, పబ్బినేని విజయ్, రమేష్, పంతం సత్యనారాయణ, సునీల్, అమ్మన్న చౌదరి, నాగబాబు, రాచపల్లి ప్రసాద్, నరసింగ శ్రీనివాస్, సింగ్ సురేంద్ర, కనక లింగేశ్వరరావు, కొమ్మర్తి బాబ్జి, నరాల రమణమూర్తి, రెడ్డి మణి, నిమ్మలపూడి గోవింద్, కంటిపూడి శ్రీనివాస్, బుడ్డిగ రాధా పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

సారా స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని నుంచి సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తమ సిబ్బందితో తాడిపూడి గ్రామ శివారున నాటు సారా తరలిస్తున్న గ్రామానికి చెందిన విప్పర్తి వరప్రసాద్ను అదుపులో తీసుకున్నారు. అతను వద్ద నుండి 10 లీటర్ల నాటు సారాను స్వాధీన చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితుడిని కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

మోటార్ సైకిల్ చోరీ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న దేవస్థానం వారి పార్కింగ్ ప్రదేశంలో శనివారం మోటార్‌సైకిల్ చోరీ జరిగింది. వివరాలు ఇవి.. సీతానగరం మండలం సీతానగరానికి చెందిన పేపకాయల సుబ్రహ్మణ్యం దంపతులు శనివారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చారు. వారు తమ మోటార్ సైకిల్‌ను దేవస్థానం వారి పార్కింగ్ ప్రదేశంలో నిలుపుదల చేశారు. అనంతరం వారు రసీదు తీసుకుని స్వామివారి దర్శనవానికి వెళ్లారు. వారు తిరిగి వచ్చేసరికి తమ మోటార్ సైకిల్ లేకపోవడంతో పార్కింగ్ పాటదారుడిని అడిగారు. అయితే తమకు ఏమీ సంబంధం లేదని పార్కింగ్ పాటదారుడు పొంతలేని సమాధానం చెప్పాడు.బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

తహశీల్దారు వద్ద నిందితుల బైండోవర్

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని జగన్నాథపురంలో పలువురు నిందితులను తహశీల్దారు వద్ద బైండోవర్ చేసినట్టు ఎస్ఇబి ఎబై కె.వి స్వామి తెలిపారు. మండలానికి చెందిన 9 మందిని బెండ్ ఓవర్ చేసినట్లు సిఐ కెవి స్వామి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-కడియం

మండల కేంద్రమైన కడియం తూర్పు డెల్టా ప్రధాన కాలువలో కర్రల మిల్లు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కాలువలో తేలుతున్నట్లు స్థానికుల ద్వారా అందిన సమాచారంతో స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. మృతుని వయసు సుమారు 30 ఏళ్ళు ఉంటుందని తెలిపారు. కడియం విఆర్ఒ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు కడియం పోలీసు స్టేషన్ 9440796587, 7995164821 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

బైక్‌లో చోరీ కేసుల్లో ఐదుగురి అరెస్ట్

చెడు వ్యసనాలకు బానిసలైన ఐదుగురి వ్యక్తులను శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు ఇవి..

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉండ్రాజవరంచెడు వ్యసనాలకు బానిసలై, వాహనాలు చోరీ చేస్తున్న ఇద్దరిని ఇద్దరిని అరెస్టు చేసినట్లు నిడదవోలు సిఐ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిడదవోలు మండలానికి చెందిన బొద్దురి సతీష్, తాతోలు రామకృష్ణ విలాసాలకు అలవాటు పడి, ఊరు బయట, పార్కింగ్ ప్రదేశాలు, నిర్మానుష్య ప్రదేశాలు, రాత్రి సమయంలో ఇంటి బయట ఉన్న బైకులను అపహరించి అమ్ముకుంటున్నట్లు తెలిపారు. వారిని శనివారం మండల కేంద్రం ఉండ్రాజవరం పెట్రోల్ బంకు వద్ద ఎస్ఐ వి.అప్పలరాజు, సిబ్బందితో కలిసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. **మండపేట** పట్టణం తో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగలించిన ముగ్గురిని టౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు.ఎస్ఐ హరి కోటి శాస్త్రి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కల్వపువ్వ సెంటర్లో ఈ నెల 4న ఓ మోటార్ సైకిల్ చోరీకు గురైంది. పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఇటీవల జిల్లాలో మోటార్ సైకిల్ చోరీలు ఎక్కువగా ఉన్నాయని జిల్లా ఎస్పి ఎస్ శ్రీధర్ ఆదేశాలతో రామచంద్రపురం డిఎస్పి రామకష్ణ, టౌన్ సిఐ అఖిల్ జమ, ఎస్ఐ హరికోటి శాస్త్రి, పోలీస్ కానిస్టేబుల్ సతీష్, రమేష్‌లను ఒక బందంగా ఏర్పాటు చేశారు. మోటర్ సైకిల్ దొంగతనాలు పాల్పడుతున్న నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ నేపద్యంలో శనివారం బైపాస్ సంఘం కాలనీ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురిని టౌన్ ఎస్ఐ పట్టుకున్నారు. చెడు వ్యసనాలకు బానిసలై సులువుగా డబ్బులు సంపాదించాలని కోరికతో మోటార్ సైకిల్ దొంగలించినట్లు గోకవరం మండలం మొల్లేటి మల్లవరం గ్రామానికి చెందిన ముచ్చకర్ల ప్రసాద్, మండపేట మండలం ఇప్పనపాడుకు చెందిన ముక్కా అప్పారావు, గోకవరం మండలం మోల్లేటి మల్లవరం చెందిన బురుకట్ట కాట స్వామిలు జగ్గంపేట, ఏలేశ్వరం, మండపేట టౌన్, పెద్దాపురం ల్లో ఒక్కో వాహనాన్ని, వైజాగ్ లో రెండు చోట్ల దొంగతనం చేసినట్లు వెల్లడించారు. దొంగలించిన మోటార్ సైకిల్ లను పట్టణంలోని గొల్లపుంత టిడ్కో అపార్ట్మెంట్ల వెనుక భాగంలో దాచి పెట్టారు. ఈ మోటార్ సైకిల్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆరు మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ రూ.5లక్షలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. నిందితులను ఆలమూరు మెజిస్టిక్ ముందు హాజరు పరిచారు. ఈనెల 12 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి అదేశించారని ఎస్ ఐ చెప్పారు.వీరిని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి కేసు చేదించిన రామచంద్రపురం డిఎస్పి రామకష్ణ, టౌన్ సి అఖిల్ జమ, టౌన్ ఎస్ఐ శాస్త్రి, కానిస్టేబుల్ సతీష్, రమేష్ లను జిల్లా ఎస్పీ శ్రీధర్ అభినందించారు.



అరెస్టు చేసిన నిందితులతో సిఐ, తదితరులు

వేడెక్కిన రాజకీయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక వైపు వేడెక్కుతున్న ఉష్ణోగ్రతలు..మరోవైపు 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యం రాజకీయ వేడిని పుట్టిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభ్యర్థుల హోరా హోరీ ప్రచారాలు పతాక స్థాయికి చేరుకున్నాయి. వేసవి ఉష్ణోగ్రతలకు రాజకీయ నేతల సభలు, సమావేశాలతో పొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగింది. టిడిపి, జనసేన కూటమి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. గడిచిన వారం రోజుల్లో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ రోడ్ షో నిర్వహించి స్థానిక నేతలతో దశల వారీగా సమావేశం అయ్యారు. మరోవైపు టిడిపి అధినేత చంద్రబాబు అమలాపురం, తూర్పు గోదావరి జిల్లాల్లో విస్తృతంగా రోడ్ షో నిర్వహించి తమ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించటంతోపాటు అసంతృప్తవాదులను బుజ్జగించారు. అయితే గోపాలపురం నియోజకవర్గంలో చేదు అనుభవమే ఎదురైంది. చంద్రబాబు ప్రకటించిన అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజుకు వ్యతిరేకంగా నినాదాలు చేయటంతోపాటు అధికార వైసిపి అభ్యర్థి తానేటి వనితకు జైజైలు పలకటం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనతో అధినేత తీవ్ర కోపోద్రిక్తుడై మరోసారి క్రమశిక్షణా పాఠాలు చెప్పి వెనుదిరిగారు. అయితే చంద్రబాబు పర్యటన జిల్లా ప్రజలను ఏ మేరకు ప్రభావితం చేసిందో వేచి చూడాల్సి ఉంది.

బిజెపిలో లుకలుకలు

బిజెపిలో లుకలుకలు మొదలయ్యాయి. ఆ పార్టీ అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి రాజమహేంద్రవరం ఎంపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. అదే పార్టీకి చెందిన ఓ సీనియర్ నేత, ఎపి బిజెపి మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు ఎంపి టికెట్ ఆశించారు. ఆ పార్టీ ప్రకటించకముందే తనే అభ్యర్థినంటూ జిల్లాలో పలు చోట్ల పోస్టర్లు సైతం అతికించుకున్నారు. మరో అడుగు ముందుకేసి పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఎంపి లేదా అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థిగా బరిలో ఉంటానని ప్రకటించారు. అయితే సదరు నేత ఆశలపై ఆ పార్టీ నీళ్లు చల్లింది. దగ్గుబాటి పురంధేశ్వరిని అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో సదరు సీనియర్ నేత వ్యతిరేక వర్గాన్ని కూడగడుతున్నట్లు ఊహాగానాలు విన్పిస్తున్నాయి. గడిచిన తొమ్మిదేళ్లలో కేంద్రంలోని బిజేపీ రాష్ట్రానికి మొండి చేయి చూపింది. ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం, కోనసీమ రైల్వే లైను తదితర ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. అటువంటి బిజేపీ అభ్యర్థులకు ప్రచారంలోనే పరాభవం తప్పదన్నట్లుగా పరిస్థితి నెలకుంది. తాజాగా జిల్లాలో ప్రచార కార్యక్రమాలు ప్రారంభించిన ఆ పార్టీకి ఎటువంటి అనుభవాలు ఎదరవుతాయో వేచి చూడాలి.

పేపరు మిల్లు కార్మికుల మెరుపు సమ్మె

ఉమ్మడి జిల్లాలో భారీ పరిశ్రమల్లో ఒకటైన ఎపి పేపరు మిల్లులో ఈ వారంలో సమ్మె సైరెన్ మోగింది. కార్మికులకు వేతన ఒప్పందం చేయకుండా గత నాలుగేళ్లుగా



యాజమాన్యం తాత్సారం చేస్తూ వస్తుంది. ఈ నేపథ్యంలో కార్మికులు దశల వారీ ఆందోళనలు నిర్వహించారు. ఎట్టకేలకు ఉన్నతాధికారుల జోక్యంతో చర్చలు జరిగినప్పటికీ ఫలితం లేకపోయింది. అధికారుల సూచనలను సైతం యాజమాన్యం బేఖాతరు చేయటం నిర్లక్ష్య వైఖరిని దర్పనం పట్టింది. ఈ నేపథ్యంలో చేపట్టిన సమ్మె నేటితో ఐదో రోజుకి చేరింది. సోమవారం మరోసారి చర్చలు నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. అయితే యాజమాన్యం ఏ మేరకు దిగొస్తుందో వేచి చూడాల్సి ఉంది. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో సుమారు 3 వేల మంది కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కూటమి నేతలు కనీస స్పందన లేకపోవటం ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధి లేమిని స్పష్టం చేస్తుంది. కార్మికులు ప్రారంభించిన సమ్మె పతాక స్థాయికి చేరుకుంటున్న నేపథ్యంలో ఇప్పటికైనా స్పందించకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సుస్పష్టమవుతోంది.



మీడియా తో మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్

1,785 పోలింగ్ స్టేషన్‌లో శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - జగ్గంపేట

కాకినాడ జిల్లాలో 1785 పోలింగ్ స్టేషన్‌లలో సిబ్బందిని నియమించి శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నివాస్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ పోలింగ్ స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. నియోజవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు నిర్వహణ ఇవిఎంలు భద్రత, వివిధ ప్రాంతాలకు ఎలా పంపుతారు అనే వివరాలను అడిగి తెలుసుకుని, వారికి పలు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల ఏర్పాట్లు బాగున్నాయని, వచ్చేవారం సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - కరప

రాజ్యాంగం కల్పించిన ఓటును ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు కోరారు. శనివారం ఎస్ఐ టి.రామకృష్ణతో కలిసి యండమూరు గ్రామంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఎన్నికలు సక్రమంగా జరగడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఆర్‌టిసి బస్సు వెనుక చక్రంలో మంటలు

ప్రజాశక్తి - సామర్లకోట

రాజమహేంద్రవరం నుంచి కాకినాడ ప్రయాణికులతో వెళ్తున్న ఆర్‌టిసి బస్సు వెనుక చక్రంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అయితే డ్రయివర్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. రాజమహేంద్రవరం నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్‌టిసి బస్సు సామర్లకోట మెహర్ కాంప్లెక్స్ సెంటర్ సమీపంలో బస్సు వెనుక టైర్ నుంచి మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గుర్తించిన డ్రయివర్ వెంటనే బస్సును నిలిపివేసి ప్రయాణికులను సురక్షితంగా కిందికి దించి వేశారు. వెంటనే పక్కనే ఉన్న దుకాణం నుంచి నీటిని తీసుకుని మంటలను అదుపు చేశారు. ప్రయాణికులను మరో బస్సు ఎక్కించి పంపించారు. వెనక చక్రం బ్రేకు పట్టి పొగలు వచ్చినట్టుగా డ్రయివర్ అనుమానం వ్యక్తం చేశారు.



మంటలు అదుపు చేస్తున్న డ్రైవర్

వెంకటాపురంలో పలువురికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య కాలేజీ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగానే మందులను పంపిణీ చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలరను వివరించారు.

ఈ కార్యక్రమంలో ద్వారంపూడి శ్రీనివాస్, ద్వారంపూడి మణికంఠచక్రవర్తి, ముంగి గంగాధర్, ఎన్ఎస్ఎస్ పిఒలు పి.ప్రశాంతి, రేణుక, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మండుటెండలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుచేసిన శ్రీ సద్గురు సాయిబాబు ట్రస్ట్ సేవలు అభినందనీయమని సర్పవరం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎపిఐఐసి డిజెడ్ఎం జ్యోత్స్న అన్నారు. స్థానిక రమణయ్యపేట భవాని క్యాస్టింగ్ ఎదురుగా ఎపిఐఐసి కాలనీ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీ సద్గురు సాయి బాబా ట్రస్ట్ వ్యవస్థాపకులు కోలుకొండ రాంబాబు మీనాక్షి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ, రస్నా చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజు రోజుకు పెరిగి పోతుందని, నిత్యం పరిసర గ్రామాల నుంచి వివిధ పనుల కోసం కాకినాడకు ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తి తీర్చడానికి ఇలాంటి చలి వేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శ్రీ సద్గురు సాయిబాబా ట్రస్ట్ వ్యవస్థాపకులు సాయిరాం మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి ఇంజనీరింగ్ డిజెడ్ఎం రాధామణి, మేనేజర్ సాయిబాబా, వర్క్ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన సిఐని సత్కరిస్తున్న నిర్వాహకులు

జనరల్ నోటీసు

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Succession O.P. No. 2/2024

కక్షిదారులు:
1. బడితమాని శ్రీనివాసు
2. బడితమాని గణేష్ -పిటీషనర్లు

మరియు

Nil -రెస్పాండెంట్లు

పిటీషనర్సు, చనిపోయిన వారి తల్లిదండ్రులకు వీరు తప్ప వేరే ఏ ఇతర వారసులు లేరని గుర్తించి వారికి సక్సేషను సర్టిఫికెటు ఇప్పించమని కోరుచూ పై నెంబరు పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు విషయంలో ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల **ది. 16-04-2024వ తేదీ నాడు ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి అభ్యంతరాలు, ఆక్షేపణలు తెలియజేయగలరు. లేని యెడల సదరు పిటిషను గ్రంధను విమర్శ చేసి తీర్మానించుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

మంగిపూడి సూర్యనారాయణమూర్తి
అడ్వకేట్ & నోటరీ పబ్లిక్
పెద్దాపురం-533437
పెద్దాపురం
ది.05-04-2024
సెల్: 9246690079

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో

F.D.I.A. 24/2023
in O.S. 62/2020

Between:
యనమదల ఏడుకొండలు ...పిటీషనర్ / వాది

మరియు

1) యనమదల వీరభద్రరావు
2) యనమదల విజయదుర్గ
...రెస్పాండెంట్లు / ప్రతివాదు

టు:
యనమదల విజయదుర్గ, W/o. వీరభద్రరావు, వయస్సు 38 సం॥రంలు, గృహిణి, డో.నెం. 1-25/1, పంచాయితీ ఆఫీసు దగ్గర, కాపవరం, రామచంద్రపురం మండలం, తూ॥గో॥ జిల్లా, రామచంద్రపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు Limits

పై నెంబర్ పిటిషన్‌లో మీరు 2వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. కోర్టు ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అందుకొనుక కాలయాపన చేసినందువల్ల పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయమని కోర్టువారు ఆర్డర్ వేసియున్నారు. పై నెంబర్ పిటిషన్ పై నెంబర్ కోర్టులో **ది. 19-04-2024 తేదీన** వాయిదా అయి ఉన్నది. ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు పై కోర్టు నందు స్వయంగా గానీ లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలుపగలరు. లేని యెడల మీ పరోక్షమందు నిర్ణయించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కముజు శ్రీనివాసరావు, అడ్వకేట్
ఇంద్రపాలెం
కాకినాడ
ది.06-04-2024
సెల్: 99082 65647



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న సిడిపిఒ

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పాత పెద్దాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ జి ఉష అధ్యక్షతన గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఒ ఉష మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరిరక్షణ కోసం పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, ఎఎన్ఎం దుర్గ, ఆశా వర్కర్ లలిత, అంగన్‌వాడీ కార్యకర్త తులసి, ఆయా జయ పాల్గొన్నారు.

యానాం వార్తలు

యానాంలో ముగిసిన బ్యాలెట్ ఓటింగ్

ప్రజాశక్తి - యానాం

ఈనెల 19న జరగనున్న ఎన్నికల్లో 85 ఏళ్ల పైబడిన, దివ్యాంగులైన ఓటర్లకు ఓట్లు వేసేందుకు ఈనెల 2నుంచి జరుగుతున్న బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ శనివారంతో ముగిసింది. రెండవ తేదీనుంచి 6వ తేదీవరకు 85 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్స్ నుంచి 110 బ్యాలెట్ ఓట్లు స్వీకరించగా, వికలాంగుల నుంచి 178 ఓట్లు మొత్తం 288 ఓట్లు బ్యాలెట్ బాక్స్ ద్వారా స్వీకరించినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్.మునిస్వామి తెలిపారు. మొత్తం 302 బ్యాలెట్ ఓట్లకు 288 ఓట్లు పోల్ అయ్యాయని, 14 ఓట్లు పోల్ అవ్వలేదని ఆయన తెలిపారు.

మల్లాడి సత్తిబాబు ప్రచారం

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 19న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.వైధిలింగంను గెలిపించాలంటూ యానాం ఎన్నికల ఇన్‌ఛార్జ్ మల్లాడి సత్తిబాబు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం గిరియాం పేట, దరియాలతిప్ప, దొమ్మేటిపేట, సీతారామ నగర్ గ్రామాల్లో ఆయన ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మేలు చేస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లాడి బీరాస్వామి, ప్రసాద్ రాజు, సత్యనారాయణ రాజు, లంకే అంజయ్య,. కె.శ్రీను, సుబ్బారావు, చక్రవర్తి, బంగారం పాల్గొన్నారు.

ముషినికి సీటు కేటాయించకపోవడం దారుణం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముషిణి రామకృష్ణారావుకు సీటు కేటాయించకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు అభిప్రాయపడ్డారు. శనివారం ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి.ఉదయభాస్కరవర్మ, ముమ్మిడివరం నగర పంచాయతీ అధ్యక్షుడు శివప్రసాద్, రెడ్డి త్రిమూర్తులు ఓ ప్రకటనను విడుదల చేశారు. గత కొన్ని దశాబ్దాల నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారిని విస్మరించడం సరికాదని అన్నారు. నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చి దరఖాస్తు పెట్టిన వారికి టిక్కెట్లు కేటాయించడం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముషిణి రామకృష్ణారావుకు సీటును కేటాయించకపోవడం పార్టీ శ్రేణులను నిరుత్సాహానికి గురిచేసిందని అభిప్రాయపడ్డారు.

నూకాలమ్మ జాతరకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

కాండ్రకోట గ్రామంలోని నూకాలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇఒ తలాటం వెంకట సూర్యనారాయణ తెలిపారు. శనివారం ఆలయం వద్ద ధర్మకర్తలతో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభమై మే 21వ తేదీ వరకు 45 రోజులపాటు ఈ జాతర సాగుతుందన్నారు. 7 వ తేదీ రాత్రి జరిగే ఈ జాగరణ ఉత్సవానికి వేలాదిగా యాత్రికులు తరలివస్తారని వారికి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సమావేశంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ గవరసాన వీరాస్వామి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ పూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 23 గ్రామాల్లో నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తయిందని ఎంపిడిఒ జి.ఉషారాణి తెలిపారు. శనివారం తిరుపతి, చదలాడ, చంద్రమాంపల్లి, దివిలి గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో 11962 మంది పింఛన్ల లబ్ధిదారులు ఉండగా శనివారం సాయంత్రానికి వీరిలో 11960 మందికి పింఛన్లు పంపిణీ జరిగిందన్నారు. చదలాడ గ్రామంలోని పాండురంగ స్వామి ఆలయం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. పంచాయతీల కార్యదర్శులు జ్యోతుల పద్మరాజు, ఈశ్వరరావు, భార్గవ్ పాల్గొన్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత

మండలంలోని చదలాడ గ్రామానికి చెందిన రాజారత్నం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మణికంఠ శనివారం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న రాజారత్నంకు పింఛను అందజేశారు.

'చేయూత' నిధుల కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపి ప్రభుత్వం 45 సంవత్సరాల దాటిన మహిళలందరికీ చేయూత పథకం కింద ప్రతి ఏటా రూ.18,500 లు అందజేస్తామని ఎన్నికల్లో ప్రకటించారు. గత ఏడాది ఆగస్టులో వేయాల్సిన చేయూత పథకం నిధులు ఆలస్యంగా 2024 మార్చి 7 అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో స్వయంగా సిఎం జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు. ఇప్పటికి నెల రోజులైనా మహిళల ఖాతాల్లో ఆ సొమ్ము జమ కాలేదు. దీంతో లబ్ధిదారులు చేయూత పథకం నిధులపై పలువురిని ఆరా తీస్తుండగా కొందరు బ్యాంకుల చుట్టూ ఆ సొమ్ముల కోసం తిరుగుతున్నారు. ప్రతి ఏటా బటన్ నొక్కిన వారం రోజుల్లోగా నిధులు జమ అయ్యేవి ఈ ఏడాది నెల రోజులైనా సొమ్ములు జమ కాకపోవడంతో ఖాతాల్లో చేయూత నిధులు పడతాయా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

100 లీటర్ల నాటు సారా స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మల్లిశాల గ్రామంలో శనివారం జగ్గంపేట సిఐ, ఎస్ఐలు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. అక్రమంగా సారా విక్రయిస్తున్న సమాచారం వచ్చిన మేరకు నిర్వహించిన దాడుల్లో ఆ గ్రామానికి చెందిన గీసాల రమణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద ఉన్న 100 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.నాగార్జునరాజు తెలిపారు.

In the Court of the IV Addl. Junior Civil Judge, Kakinada

O.S. No. 317 of 2022

Between:
Mavuri Srinivas, S/o. Santosh Kumar, D.No. 31-4-101, Dollavari Street, Suryanarayanapuram, Kakinada. ***...Plaintiff***

AND

Gullapudi Sivannada Kiran, S/o. late G.N.V.N.S.Vara Prasad, Hindu, aged 46 years, D.No. 28-7-52/P, Chitturi vari Street, Kakinada. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు గౌరవ పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-4-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** వాయిదాకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

S.V.S.KRISHNA PRASAD
N.S.GANESH
Advocates, Rajahmundry
Cell:9848067468

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 645/2023

Between :
ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ
(Federal Bank) ...వాది

మరియు

సాగిరెడ్డి లతా భార్గవి ...ప్రతివాది

To,
సాగిరెడ్డి లతా భార్గవి, W/o. రాంబాబు
డో.నెం. 4-164, వాకలపూడి,
కాకినాడ రూరల్ మండలం.

ప్రకటన

పై నెంబరు కేసులో పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం **ది. 23-04-2024 సం॥** తేదీ నాటికి వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున పై కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు గానీ, మీ తరుపున ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియజేయవలెను. లేని యెడల సదరు తీర్పు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మర్ల నరసింహారావు, అడ్వకేట్
డో.నెం.1-9-7, శ్రీరామ్ నగర్,
కాకినాడ - 533 003.
కాకినాడ
ది.06-04-2024
సెల్ : 9848277373

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 820/2021

Between:
Kamal Narang, S/o. Vishindas Shamdas Narang, Hindu, aged 45 yrs, Business, D.No. 46-12-17/1, Danavaipeta, Rajamahendravaram, E.G.Dist., ***...Plaintiff***

AND

Suthapalli Siri and Others ***...Defendants***

Suthapalli Siri, W/o. late Venkata Pawan Kumar, aged 32 years, Hindu, House wife, D.no. 82-16-6, Burma Colony, A.V.A.Road, 5th Street, Rajamahendravaram. ***...1st Defendant***

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-4-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.శ్రీనివాసరావు
అడ్వకేట్, రాజమండ్రి
రాజమండ్రి
03-4-2024

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 105/2021
O.S. No. 820/2021

Between:
Kamal Narang, S/o. Vishindas Shamdas Narang, Hindu, aged 45 yrs, Business, D.No. 46-12-17/1, Danavaipeta, Rajamahendravaram, E.G.Dist., ***...Petitioner/ Plaintiff***

AND

Suthapalli Siri and Others ***...Respondents/ Defendants***

Suthapalli Siri, W/o. late Venkata Pawan Kumar, aged 32 years, Hindu, House wife, D.no. 82-16-6, Burma Colony, A.V.A.Road, 5th Street, Rajamahendravaram. ***...1st Respondent/ Defendant***

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-4-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.శ్రీనివాసరావు
అడ్వకేట్, రాజమండ్రి
రాజమండ్రి
03-4-2024

In the Court of the 7th Additional Junior Civil Judge at Kakinada

O.S. No. 988/2023

Between:
State Bank of India, Sarpavaram Junction Branch, Kakinada, Rep. by its Branch Manager. ***...Plaintiff***

AND

Kapilavai Ramananda Kumar ***...Defendant***

To:
Kapilavai Ramananda Kumar, S/o. Bala Saraswathy Swami, Hindu, aged 58 years, D.No. 17-24-9, Plot No. 301, Sarada Sadan, Vangaveeti vari Veedhi, Seethampeta, Sriram Nagar, Rajamahendravaram - 533105.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 12-04-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMOJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

In the Court of the Honourable Junior Civil Judge at Anaparthi

O.S. No. 145/2023

Between:
Nallamilli Prabhakara Reddy ***...Plaintiff***

AND

Smt. Sanagasetti Parvathi and Others ***...Defendants***

To:
D-2: Sanagasetti Sathibabu, S/o (late) Senagasetti Srinu, aged 40 years, Hindu, Business and Property Owener, R/o. D.No. 1-223, Chekradwarabandham Village, Rajanagaram Mandal, E.G.District.

D-3: Senagasetti Veerababu, S/o (late) Senagasetti Srinu, aged 38 years, Hindu, Business and Property Owener, R/o. D.No. 1-223, Chekradwarabandham Village, Rajanagaram Mandal, E.G.District.

పై నెంబరు దావాలో 2వ మరియు 3వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 29-04-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.రామారావు, అడ్వకేట్
డోర్ నెం.1-212, తిమ్మాపురం
కాకినాడ, సెల్: 9912619911